**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో**

**క్రిమినల్ అప్పీలు సంఖ్య.214/2008**

**తీర్పు:**

అసిస్టెంట్ సెషన్స్ ,జడ్జి నిర్మల్ తేది.25-07-2006న ఎస్.సి. సంఖ్య.292/2004లో ఐ.పి.సి. సెక్షన్లు 354, 506 (1) మరియు 323 క్రింద శిక్షింపదగిన నేరములకు నిందితుని నిరాపరాధిగా గుర్తించారు మరియు సదరు ఆరోపణలలో నిర్ధోషిగా పేర్కొనిన తీర్పును రాష్ట్ర తరపున సవాల్ చేస్తూ ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేసెను.

ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సంక్షిప్త వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః పి.డబ్ల్యు.1 కౌతా గ్రామ నివాసి మరియు పి.డబ్ల్యు.2 అతని కూతురు. ఎ1 మరియు ఎ3 యొక్క తండ్రి ఎ2. తేది. 02-06-2003 నాడు రాత్రి 9.00 గంటలకు, పి.డబ్ల్యు.1 ఇంట్లో ఒంటరిగా ఉండగా, ఎ1 మద్యం తాగిన స్థితిలో ఆమె దగ్గరకు వచ్చాడు, ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు మరియు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించెను.పి.డబ్ల్యు.1 యొక్క ఎడుపులు విని పొరుగు వారి ఇంట్లో ఉన్న ఆమె కుమార్తె పి.డబ్ల్యు.2, పి.డబ్ల్యు.1 దగ్గరకు పరుగున వచ్చెను మరియు పి.డబ్ల్యు.2 ను చూసి ఎ1 పారిపోయాడు.ఆ మరుసటి రోజు, ఈ సంఘటనను పోలీసులకు ఫిర్యాదు చేయడానికి పి.డబ్ల్యు.1తో పాటు పి.డబ్ల్యు.2 పోలీసు స్టేషనుకు వెళ్తుండగా, నిందితులందరు ఆమెను అడ్డుకున్నారు.ఆమెను చేతులతో కొట్టినారు మరియు ఈ

విషయం పోలీసు వారికి చెప్పితే ఆమెను మరియు పి.డబ్ల్యు.2ని చంపుతామని బెదరించారు.పి.డబ్ల్యు.1 ఫిర్యాదు చేసిన తరువాత పోలీసు వారు పేర్కొన్న నేరాలపై కేసు నమోదు చేశారు మరియు దర్యాప్తు పూర్తి అయినా తరువాత, నిందితులందరిపై చార్జి షీట్ నమోదు చేసినారు.

నిందితుడు నేరమును రుజువు చేయుటకు ప్రాసిక్యూషన్ వారు పి.డబ్ల్యు.ఎస్.1 నుండి 7ల వరకు పరీక్షించారు మరియు ఇ.ఎక్స్.పి.1 నుండి పి.10లు నమోదు చేశారు.ప్రతివాదుల తరపున ఎలాంటి మౌఖిక మరియు సాక్ష్య పత్రాలు ప్రవేశ పెట్టబడలేదు.

ముఖ్యంగా రికార్డులోని మొత్తం సాక్ష్యాలను విచారణ న్యాయస్థానం పరిశీలించిన తర్వాత, పి.డబ్ల్యు.ఎస్.1 మరియు పి.డబ్ల్యు.2 ల సాక్ష్యాలను బట్టి ఆరోపణల నుండి నిందితులను నిర్ధోషిగా ప్రకటించారు.

విద్యావంతులైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ప్రతివాదుల తరపు ఎ–1 నుండి ఎ–3ల యొక్క విద్యావంతులైన న్యాయవాదుల వాదనలు వినినాము మరియు ప్రవేశపెట్టిన సాక్ష్య పత్రాలు పరిశీలించబడినవి.

బాధితురాలు పి.డబ్ల్యు.1 సాక్ష్యం ప్రాసిక్యూషన్ వారు ప్రవేశ పెట్టిన కేసుకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నది. పి.డబ్లు.1 ఇంట్లోకి ఎ1 ప్రవేశించాడని, ఆమె చేయి పట్టుకున్నాడని

మరియు ఆమె మీద అత్యాచారం చేయటానికి ప్రయత్నించాడని పి.డబ్ల్యు.1 యొక్క కేసు. ఆమె అరుపులు మరియు ఏడుపులు విని, పి.డబ్ల్యు.2 ఇంటి వద్దకు చేరుకున్నది, మరియు ఆమెను చూసిన వెంటనే ఎ1 నేరస్థలం నుండి పారిపోయెను.ఆ మరుసటి రోజు ఫిర్యాదు చేయడానికి ఆమె పోలీసు స్టేషనికి వెళ్తుండగా, నిందితులందరు వారిపై దాడి చేసి, వాళ్ళని కొట్టారు మరియు నేరపూరితంగా వారిని బెదిరించారు.అయితే పి.డబ్ల్యు.1 కూతురైన పి.డబ్ల్యు.2 యొక్క కేసు ఏమనగా, సంఘటన జరిగిన తేది రోజునే పి.డబ్ల్యు.1 యొక్క ఏడుపు విన్నాక ఆమె తన ఇంటికి పరిగెత్తింది మరియు ఆమెను చూసిన వెంటనే, ఆమెను కొట్టిన తరువాత ఎ1 ఆ స్థలం నుండి వెళ్లిపోయాడు.అందువలన పి.డబ్ల్యు.1 ప్రకారంగా సంఘటన జరిగిన మరునాడు 03-06-2003 జరిగినది, కాని పి.డబ్ల్యు.2 ప్రకారం, ప్రధాన సంఘటన జరిగిన తేది.02-06-2003 న జరిగింది. అంతేకాకుండా,నిందితుడు, పి.డబ్ల్యు. 1 మరియు 2 లకు ఒకరికొకరు దగ్గర బంధువులు.

పి.డబ్ల్యు.1 కి ఎ1 మామ, మరియు ఎ2 మరియు ఎ3 లు ఆమెకు బావగారులు. జరిగిన సంఘటనకు సంబంధించి పి.డబ్ల్యు. 1 మరియు 2ల యొక్క సాక్ష్యాలు అంగీకరించినప్పటికి, సెక్షన్ 354 ఐపిసి క్రింద నిందితునిపై ఆరోపించబడిన చర్య నేరముగా పరిగణించబడదు.పి.డబ్ల్యు.1 మరియు 2 కు వైద్యం చేసిన వైద్యుని సాక్ష్యం కూడా ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన మౌఖిక సాక్ష్యలు ధృవీకరించబడలేదు. నిందితునిపై మోపిన ఆరోపణలను

రుజువు చేయుటలో ప్రాసిక్యూషన్ వారు దయనీయంగా విఫలమయ్యరు.విద్యావంతులైన విచారణ జడ్జి, సందేహ ప్రయోజనమును వర్తింపచేస్తూ నిందితులను సరిగానే వారిపై మోపబడిన ఆరోపణల నుండి విముక్తులను చేశారు.కావున, విచారణ జడ్జిచే జారీచేయబడి, ప్రస్తుతము సవాలుచేయబడిన నిర్దోషిత్వ ఉత్తర్వులలో జోక్యము కలుగచేసునుటకు ఎ విధమైన కారణములు లేవు.

ఫలితంగా, క్రిమినల్ అప్పీలు విఫలమయింది మరియు ఆ ప్రకారంగా అది కొట్టివేయబడింది.

ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉంటే అవి ముగించబడుతాయి.

**రాజా ఎలాంగో, న్యాయమూర్తి.**

తేదీ.29.08. 2016